# GOVERNMENT DEGREE COLLEGE

## BUTTAIGUDEM, ELURU DISTRICT

SEPTEMBER 2022 — Monthly College Chronicle

# NEWS LETTER

**PRINCIPAL: Dr. PUVN MANENDRA RAO**

**VICE PRINCIPAL: M.VENKATESWARA RAO**

GDC BUTTAIGUDEM

# NEWS LETTERS


| DATE | PARTICULARS | PAGE NO. |
|---|---|---|
| 02.09.2022 | ANNOUNCEMENT FOR ONLINE ADMISSION | 04 |
| 05.09.2022 | TEACHERS DAY CELEBRATIONS | 05 |
| 15.09.2022 | ID COLLEGE PRINCIPAL VISITED IN THE COLLEGE | 07 |
| 15.09.2022 | STUDENTS INTERNSHIP | 08 |
| 16.09.2022 | MONITORING OF INTERNSHIP BY THE PRINCIPAL | 09 |
| 16.09.2022 | INTERNATIONAL OZONE DAY | 10 |


GDC BUTTAIGUDEM

| | | |
|---|---|---|
| 20.09.2022 | BLOOD DONATION CAMP IN THE COLLEGE | 11 |
| 21.09.2022 | DISTIBUTION OF ALBENDAZOLE TABLETS | 12 |
| 21.09.2022 | CELEBRATION OF GURAJADA VENKATA APPARAO JAYANTHI | 13 |

GDC BUTTAIGUDEM

# GOVERNMENT DEGREE COLLEGE

## BUTTAIGUDEM, ELURU DISTRICT

**SEPTEMBER 2022** **Monthly College Chronicle**

# ANNOUNCEMENT FOR ONLINE ADMISSION

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ఆన్లైన్ ప్రవేశాలకు దరఖాస్తులు

బుట్టాయిగూడెం, సెప్టెంబర్ 2 (గోదావరి విలేఖరి): బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు ఈనెల 10వ తారీఖు వరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పియువిఎన్ మహేంద్ర రావు తెలిపారు. ఆన్లైన్ ద్వారా పెండింగ్ సర్టిఫికెట్లను 11వ తారీఖు నుండి 13వ తారీకు వరకు పరిశీలనలు జరుగుతాయని తెలిపారు. అన్ని ప్రక్రియలు పూర్తి చేసుకొని 22వ తారీఖున సీట్లు విద్యార్థిని విద్యార్థులకు కేటాయించడం జరుగుతాయని ఆయన తెలిపారు. కళాశాల అభివృద్ధి కోసం దాతల నుండి కూడా సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు ఆరో ప్లాంట్ ద్వారా మంచినీటి సదుపాయం, కంప్యూటర్ సదుపాయాలు, విశాలమైన గదులలో విద్యార్థిని, విద్యార్థులకు మంచి విద్యను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల మణిపూర్ విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్జాతీయ వ్యాయామ సదస్సులో ఆయనకు అప్రిసేషన్ అవార్డుకు ఎంపికై అవార్డు అందుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల అభివృద్ధి కోసం తన తోటి లెక్చరర్స్ తో కళాశాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో తమ కళాశాలలో మొదటి సంవత్సరం




బి ఏ (హెచ్ ఈ టి), బికాంలలో చేరే వారు వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించాలని తెలిపారు. క్రమశిక్షణతో కలిగిన విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో తమ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. తమ కళాశాలలో జాయిన్ అయ్యే విద్యార్థిని, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా అడ్మిషన్లు పొందాలని తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ఆన్లైన్ ప్రవేశాలకు దరఖాస్తు

## ● పథకాలు సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల




బుట్టాయిగూడెం ప్రకంపన ప్రతినిధి: ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు ఈనెల 10వ తారీఖు వరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి యు వి ఎన్ మహేంద్ర రావు తెలిపారు, మరియు ఆన్లైన్ ద్వారా పెండింగ్ సర్టిఫికెట్లను 11వ తారీఖు నుండి 13వ తారీకు వరకు పరిశీలనలు జరుగుతాయని తెలిపారు, అన్ని ప్రక్రియలు పూర్తి చేసుకొని 22వ తారీఖున సీట్లు విద్యార్థిని విద్యార్థులకు కేటాయించడం జరుగుతాయని ఆయన తెలిపారు, కళాశాల అభివృద్ధి కోసం దాతల నుండి కూడా సహకారం తీసుకుంటున్నామని తెలిపారు విద్యార్థులకు ఆరో ప్లాంట్ ద్వారా మంచినీటి సదుపాయం కంప్యూటర్ సదుపాయాలు విశాలమైన గదులలో విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్యను కల్పిస్తున్నట్లు తెలిపారు, ఇటీవల మణిపూర్ విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్జాతీయ వ్యాయామ సదస్సులో ఆయనకు అప్రిసేషన్ అవార్డుకు ఎంపికై అవార్డు అందుకున్నట్లు తెలిపారు, విద్యార్థుల అభివృద్ధి కోసం తన తోటి లెక్చరర్స్ తో కళాశాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు, ఈ విద్యా సంవత్సరంలో తమ కళాశాలలో మొదటి సంవత్సరం బి ఏ (హెచ్ ఈ టి) బికాం లలో చేరేవారు వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించాలని తెలిపారు, క్రమశిక్షణతో కలిగిన విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు, ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో తమ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. తమ కళాశాలలో జాయిన్ అయ్యే విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్ ద్వారా అడ్మిషన్లు పొందాలని తెలిపారు.

# GOVERNMENT DEGREE COLLEGE

## BUTTAIGUDEM, ELURU DISTRICT

**SEPTEMBER 2022** **Monthly College Chronicle**

## TEACHERS DAY CELEBRATIONS






GDC BUTTAIGUDEM

# GOVERNMENT DEGREE COLLEGE
## BUTTAIGUDEM, ELURU DISTRICT

**SEPTEBER 2022** **Monthly College Chronicle**

## ID COLLEGE PRINCIPAL VISITED IN THE COLLEGE







# కాలానుగుణంగా విద్యాబోధనకు సన్నద్ధం కావాలి

శ్రీచక్ర, బుట్టాయిగూడెం



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నతానియేల్

విద్యారంగంలో చోటుచేసుకుంటున్న సంస్కరణలు, కాలానుగుణంగా విద్యాబోధనలో వస్తున్న మార్పులను గమనించి అధ్యాపకులు విద్యాభోధనకు సన్నద్ధం కావాలని ప్రభుత్వ కళాశాలల జిల్లా అధికారి డాక్టర్ నతానియల్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన విద్యార్థులతో, అధ్యాపకులతో ముఖాముఖి నిర్వహించారు. కళాశాలలో అధ్యాపకుల పనితీరు, రికార్డులను పరిశీలించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరరావు అధ్యక్షతన అధ్యాపకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానానికి అనుగుణంగా అధ్యాపకులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. విద్యా బోధనలో వస్తున్న పెను మార్పులను అవగాహన చేసుకుని విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా విద్యా బోధన చేయాలని అన్నారు. డిగ్రీ కళాశాలలో కూడా హాజరు నమోదు కోసం త్వరలోనే ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ను ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. అధ్యాపకులు తమకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకుంటూ, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు డాక్టర్ శ్రీ లక్ష్మి, వై సునీత, భాగ్యలక్ష్మి, కె. శ్రీను, అధ్యాపకేతర సిబ్బంది హాజరయ్యారు.

# డిగ్రీ కళాశాల్లోనూ ఫేస్ రికగ్నైజేషన్ అమలు

బుట్టాయగూడెం, సెప్టెంబరు 15 : త్వరలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోను ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌ను ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నట్లు డిగ్రీ కళాశాల జిల్లా ప్రత్యేక అధికారి డాక్టరు నతానియేలు తెలిపారు. గురువారం ఆయన బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకుల పనితీరు, రికార్డులను పరిశీలించారు. అనంతరం కళాశాల స్టాఫ్‌తో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నూతన విద్యా విధానం ప్రవేశ పెట్టినందున దానికి అనుగుణంగా అధ్యాపకులు విద్యాబోధనకు సిద్ధపడాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరావు, అధ్యాపకులు డా.శ్రీలక్ష్మీ, వై.సునీత, బాగ్యలక్ష్మీ, కె.శ్రీను సిబ్బంది పాల్గొన్నారు.

# అధ్యాపకులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**బుట్టాయగూడెం:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిధానం అమలుకు అధ్యాపకులు చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిల్లా అధికారి డాక్టర్ నతానియేలు అన్నారు. గురువారం ఆయన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అధ్యాపకుల పనితీరుతో పాటు రికార్డులను కూడా పరిశీలించారు. అనంతరం స్టాఫ్ మీటింగ్‌లో ఆమె మాట్లాడుతూ గతంలో విద్యా బోధనకు ప్రస్తుతం విద్యా బోధనకు మధ్య ఉన్న తేడాను గమనించి అధ్యాపకులు విద్యాబోధన చేయాలని



**అధ్యాపకులతో మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిల్లా అధికారి డాక్టర్ నతానియేలు**

కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరరావు, అధ్యాపకులు శ్రీలక్ష్మి, వై. సునీత, భాగ్యలక్ష్మి, కె. శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# GOVERNMENT DEGREE COLLEGE
## BUTTAIGUDEM, ELURU DISTRICT

**SEPTEMBER 2022** **Monthly College Chronicle**

# STUDENTS INTERNSHIP






# పొట్లం యాప్‌తో డిగ్రీ కళాశాల విద్యార్థుల ఇంటర్న్‌షిప్



పొట్లం యాప్ ప్రతినిధులతో మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరరావు

**శ్రీచక్ర, బుట్టాయిగూడెం**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంటర్న్ షిప్ లో భాగంగా పొట్లం యాప్ తో ఒప్పందం చేసుకున్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరరావు తెలిపారు. కళాశాలలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పొట్లం యాప్ ద్వారా విద్యార్థులకు రెండు దశలుగా ఎనిమిది నెలలు కాలంలో, వివిధ రంగాలలో శిక్షణ ఇస్తారని చెప్పారు. ఈ శిక్షణాకాలంలో విద్యార్థులకు మార్కెటింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో శిక్షణ ఇస్తారని అన్నారు. ఈ శిక్షణా కాలంలో ప్రతి విద్యార్థికి నెలకు 5000 రూపాయలు వంతున స్టైఫండ్ ఇస్తారని వెల్లడించారు. ఈ మేరకు పొట్లం యాప్ మేనేజింగ్ డైరెక్టర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరరావు అవగాహన పత్రాలపై సంతకాలు చేసినట్లు చెప్పారు. ఈ నెల 16వ తేదీ నుండి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుందని వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈయన వెంట పొట్లం యాప్ ఎండి ఎ శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం బ్రాంచ్ ఇన్చార్జి పద్మజ్యోతి, కళాశాల సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ అక్కులన్న, తదితరులు ఉన్నారు.

# పొట్లం యాప్‌తో ఒప్పందం

రెండో సంవత్సరం పూర్తిచేసిన విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొట్లం యాప్‌తో ఒప్పందం చేసుకున్నట్లు వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరావు తెలిపారు. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పొట్లం యాప్ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులకు రెండు దశల్లో 8 నెలలు పాటు మార్కెటింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, పర్సనాలిటీ డవలప్‌మెంట్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రతి విద్యార్థికి నెలకు రూ.5 వేలు చొప్పున స్టైఫండ్ ఇస్తారన్నారు.యాప్ ప్రతినిధి, కాలేజి వైస్ ప్రిన్సిపాల్ అవగాహన పత్రాలపై సంతకాలు చేశారన్నారు. ఈనెల 16 నుంచి విద్యార్థులకు శిక్షణ ప్రారంభ మవుతాయని తెలిపారు. యాప్ ఎండీఎ శ్రీనివాసరావు, బ్రాంచ్ ఇన్‌చార్జి పద్మజ్యోతి, అధ్యాపకుడు ఎస్.అక్కులన్న పాల్గొన్నారు.

# GOVERNMENT DEGREE COLLEGE
## BUTTAIGUDEM, ELURU DISTRICT

**SEPTEMBER 2022** **Monthly College Chronicle**

## MONITORING OF INTERNSHIP BY THE PRINCIPAL





# GOVERNMENT DEGREE COLLEGE

# BUTTAIGUDEM, ELURU DISTRICT

**AUGUST 2022** **Monthly College Chronicle**

## INTERNATIONAL OZONE DAY












## BLOOD DONATION CAMP IN THE COLLEGE

GDC BUTTAIGUDEM


బ్లడ్‌బ్యాంక్
225305


GOVT BLOOD CENTRE
M.N.M. AREA HOSPITAL, BLOOD BANK-JANGAREDDIGUDEM
రక్తదాన్ అమృత్ మహోత్సవ్
రక్తదానం

GDC



NSS-UNIT
NATIONAL SERVICE SCHEME
GOVERNMENT DEGREE COLLEGE
BUTTAIGUDEM.W.G.DIST




GOVT BLOOD CENTRE


GOVT BLOOD CENTRE
M.N.M. AREA HOSPITAL, BLOOD BANK-JANGAREDDIGUDEM



MINISTRY OF HEALTH AND FAMILY WELFARE
आज़ादी का अमृत महोत्सव
NATIONAL HEALTH MISSION
e-RaktKosh
GOVT BLOOD CENTRE
M.N.M. AREA HOSPITAL, BLOOD BANK-JANGAREDDIGUDEM
రక్తదాన్ అమృత్ మహోత్సవ్
" We reaffirm our pledge to raise greater awareness about the importan
of blood donation.my young friends should take a lead in this"
-Shri Narendra Modi, Hon'ble Prime Minister
BLOOD DONATION CAMPAIGN
From 17-09-2022 to 01-10-2022


రక్తదానం
ప్రాణదానం
ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్
బ్లడ్‌బ్యాంక్
ఏరియ హాస్పటల్, జంగారెడ్డిగూడెం
రక్తదాన శిబిరం
08821- 225305




పశ్చిమ గోదావరి జిల్లా

**రక్తదాన్ అమృత్ మహోత్సవ్ కార్యక్రమం**

కార్తీక్ 11:58 AM, 20 సెప్టెం 63 వీక్షించారు

రక్తదాన్ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుట్టయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ. రక్తదానం చేయడం వల్ల ప్రాణదాతలు కావచ్చు అన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం



బుట్టాయగూడెం, సెప్టెంబర్ 20, మనం న్యూస్: రక్తదాన్ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు.మంగళవారం జంగారెడ్డి గూడెం ప్రాంతీయ ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమం లో జంగారెడ్డి గూడెం ఏరియా ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా. ఎన్. రమ్య, కళాశాల ప్రిన్సిపాల్ డా. మనేంద్ర రావు, వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వర రావు,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్. అక్కులన్న, వైద్య సిబ్బంది వై. ముక్కమ్మ, కే. అక్కమ్మ, బి. శారా, అధ్యాపకులు సునీత, భాగ్య లక్ష్మి, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

]

## డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

**బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** రక్తదాన్ అమృత్ మహోత్సవంలో భాగంగా బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో నలుగురు అధ్యాపకులు, 18 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ మణేంద్రరావు, వైస్ ప్రిన్సిపల్ మర్రి వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్. అక్కులన్న, జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యాధికారిణి ఎన్. రమ్య, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.




పశ్చిమ గోదావరి జిల్లా వార్తలు.. వే2న్యూస్‌లో. డౌన్లోడ్ way2news #IndiaReadsWay2News

**బుట్టాయిగూడెం: రక్తదాన శిబిరం ఏర్పాటు**

రక్తదాన్ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... రక్తదానం చేయడం వల్ల ప్రాణదాతలు కావచ్చు అన్నారు.

12:22 PM,20th Sep 2022

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

బుట్టాయగూడెం:రక్తదానం చేసిన ప్రాణదాతలు కావాలని డా.రమ్య తెలిపారు. మంగళవారం రక్తదాన్ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మునీంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. అక్కులన్న, వైద్య సిబ్బంది వై. ముక్కమ్మ, కె. అక్కమ్మ, బి. శారా, అధ్యాపకులు సునీత, భాగ్యలక్ష్మి, శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంపై అపోహలు వద్దు

శ్రీచక్ర, బుట్టాయిగూడెం

రక్తదాన్ అమృత్ మహొత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. జంగారెడ్డి గూడెం ప్రాం తీయ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా క్టర్ మ హేంద్రరావు మాట్లాడుతూ ఒకరు చేసిన రక్తదానం కనీసం ఇద్దరి ప్రాణాలను రక్షిస్తుందని చెప్పారు. రక్తదానం తో దాత శరీరంలో ఆరోగ్యవంతమైన కొత్త రక్త కణాలు ఏర్పడతాయని వివరించారు. యువకులు ప్రతి ఆరు నెల లకు ఒకసారి రక్తదానం చేయడం ఎంతో మంచిదని అన్నారు. రక్తదానంపై ఉన్న ఆపోహలను తొలగించుకో వాలన్నారు.ఈ కార్యక్రమం లో జంగారెడ్డి గూడెం ఏరియా ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా. ఎన్. రమ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మనేంధ్ర రావు, వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వర రావు, ఎన్ ఎస్ ఎస్ ప్రో గ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్. అక్కులన్న, వైద్య సిబ్బంది వై. ముక్కమ్మ, కే. అక్కమ్మ, బి. శారా, అధ్యాపకులు సునీత, భాగ్య లక్ష్మి, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

# DISTRIBUTION OF ALBENDAZOLE TABLETS





# GURAJADA VENKATA APPARAO JAYANTHI







పశ్చిమ గోదావరి జిల్లా

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురజాడ జయంతి**

కార్తీక్ 03:13 PM, 21 సెప్టెం 166 వీక్షించారు

బుట్టాయిగూడెం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మహేంద్ర రావు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గురజాడ సమాజంలో ఉన్న అనేక ...




**బుట్టాయిగూడెం: తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురజాడ జయంతి**

బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మహేంద్ర రావు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గురజాడ సమాజంలో ఉన్న అనేక దురాచారాలను రూపుమాపడానికి కృషి చేశారని అన్నారు. అలాగే తన రచనలతో యువతలో దేశభక్తి భావాలను పెంపొందించారన్నారు.



ANYNEWS ప్రతీ క్షణం.. ప్రతీ వార్త మీకోసం

## గురజాడ రచనలతో యువతలో దేశభక్తి భావాలు

బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మహేంద్ర రావు గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గురజాడ సమాజంలో ఉన్న అనేక దురాచారాలను రూపుమాపడానికి కృషి చేశారని అన్నారు. అలాగే తన రచనలతో యువతలో దేశభక్తి భావాలనే పెంపొందించారాన్నారు.



సభలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మహేంద్రరావు

## సాహిత్యంతో సాంఘిక పరివర్తనకు గురజాడ కృషి

శ్రీచక్ర, బుట్టాయిగూడెం

ప్రముఖ తెలుగు రచయిత గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి అని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహేంద్ర రావు అన్నారు. కళాశాలలో బుధవారం తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురజాడ వెంకట అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహేంద్ర రావు గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గురజాడ గొప్ప సంఘసంస్కర్త అని, ఆనాటి సమాజంలో ఉన్న దురాచారాలను రూపుమాపడానికి కృషి చేశారని చెప్పారు. కన్యాశుల్కం, పుత్తడిబొమ్మ పూర్ణమ్మ, కన్నున్, తదితర రచనలు చేసి, ఆనాటి సమాజంలో ఉన్న వితంతు వివాహ వ్యవస్థ, కన్యాశుల్కం, బాల్యవివాహాలు తదితర అంశాలపై ఉద్యమించారని తెలిపారు. మతం కంటే మనుషులే గొప్ప వారిని గురజాడ తన రచనలో పేర్కొనే వారిని అన్నారు. తన రచనల ద్వారా గురజాడ యువతలో దేశభక్తి భావాలను పెంపొందించారని అన్నారు. ప్రజలందరికీ అర్థమయ్యే వాడుక భాషలో రచనలు చేసి, పండిత పామరులను అలరించారని వివరించారు. కన్యాశుల్కం నాటిక నాటకంలో ఆయన సృష్టించిన గిరిశం, మధురవాణి, రామప్ప పంతులు తదితర పాత్రలు తెలుగు నాట చిరస్మరణీయమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మద్రి వెంకటేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ శ్రీ లక్ష్మి, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు భాషకు అడుగుజాడ గురజాడ

**గురజాడ అప్పారావు జయంతి వేడుకలు**

ఏలూరు ఎడ్యుకేషన్, సెప్టెంబరు 21 : మహాకవి గురజాడ అప్పారావు 160వ జయంతిని గురువారం పలు విద్యాసంస్థల్లో నిర్వహించారు. సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి కన్యాశుల్కం అనే నాటకాన్ని రచించి గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు పాత్రలను సృష్టించి ప్రజలను చైతన్య పరిచారని గురజాడను గుర్తు చేసుకున్నారు. ఏలూరులోని పోణంగి ప్రాథమిక పాఠశాలలో జేవీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజరిక వ్యవస్థను బహిరంగంగా ఎదురించిన గురజాడను ప్రస్తుతించారు. జేవీవీ నాయకులు కృష్ణారావు, షేక్‌ముస్తఫా అలీ, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సీఆర్ఆర్ కళాశాల తెలుగువిభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామరాజు, తెలుగు హెచ్‌వోడీ శ్రీనివాస్ పాల్గొన్నారు. శ్రీశర్వాణీ విద్యా ప్రాంగణంలో గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేశారు. తెలుగుభాష ఉన్నంతవరకు గురజాడ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని స్కూలు డైరెక్టర్ మదన మోహనరాజు పేర్కొన్నారు.

**టి.నరసాపురం :** మద్యాహ్నపువారిగూడెంలో క్రాంతి నికేతన్ పాఠశాలలో అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో గురజాడ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. షేక్ జాకీర్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యదర్శి బీఎస్ సాగర్ మాట్లాడుతూ గురజాడ దేశభక్తి గేయం ప్రపంచ గేయంగా గుర్తించ బడిందన్నారు. గురజాడ రాసిన కన్యాశుల్కం నాటకం నేటికి నిత్య నూతనంగా వెలుగొందుతుందన్నారు. సాకా గంగరాజు, పురం శ్రీనివాస్, కంచర్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

**బుట్టాయగూడెం :** ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టరు మంగేశ్వరావు గురజాడ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న అనేక దురాచారాలను రూపుమాపడానికి గురజాడ చేసిన కృషి మరువలేనిదన్నారు. కన్యాశుల్కం, పుత్తడిబొమ్మ పూర్ణమ్మ వంటి రచనలు చేసి అనాటి సమాజంలో ఉన్న వితంతు వ్యవస్థ, బాల్యవివాహాలు తదితర అంశాలపై ఉద్యమాలు నడిపారని తెలిపారు. మతం కంటే మనుషులే గొప్పవారని గురజాడ తన రచనల్లో తెలియజేశారన్నారు. ఆయన తన రచనలు ద్వారా యువతలో దేశభక్తిని పెంపొందించారని, నేటితరం ఆయన రచనలను అధ్యాయనం చేసి అభ్యుదయ భావాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మర్రి వెంకటేశ్వరావు, అధ్యాపకులు డా.శ్రీలక్ష్మి, సునీత విద్యార్థులు పాల్గొన్నారు.

**జంగారెడ్డిగూడెం టౌన్ :** తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవచేసి కొత్త ప్రక్రియలను ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి గురజాడ అని సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ప్రసాద్ బాబు అన్నారు. తెలుగు శాఖ ఉపన్యాసకులు జి.వెంకట్ లాల్ మాట్లాడుతూ తెలుగుభాషకు సాహిత్యానికి గురజాడ అడుగుజాడ లాంటి వారిని కొనియాడారు. తొలితెలుగు సాంఘిక నాటకాన్ని రచించి ఆ నాటకం ద్వారా సమాజాన్ని మేల్కొలిపారని అన్నారు.

**కామవరపుకోట :** కామవరపుకోట మండలం రావికంపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు బిరుదుగడ్డ నాగేశ్వర రావు గురజాడ అప్పారావుపై వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. హెచ్ఎం భీమరాజు, ఉపాధ్యాయులు నల్లమోతుల సత్యనారాయణ, గుడిమెట్ల మురళీ, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ మోడల్ కళాశాలలో తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ జి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ ఎస్.నతానియేల్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నిర్మలకుమారి, కె.రవీంద్ర, ఎం.మల్లేశ్వరరావు, డి.రామ్మోహన్, ఎ.హర్షవర్ధిని పాల్గొన్నారు.

**చింతలపూడి :** ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలలో హెచ్ఎం మాటూరి చక్రధరరావు మాట్లాడుతూ ఆనాటి రోజుల్లోనే సాంఘిక దురాచారాలను వ్యతిరేకిస్తూ తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని ఈ నాటికి ప్రజల్లో గురజాడ రచనలు మన్ననలు పొందుతున్నాయన్నారు. ఎం.వసంతరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

**ఏలూరు టూటౌన్ :** దార్శనికుడు గురజాడ అప్పారావు అని పలువురు వ్యక్తలు కొనియాడారు. గురజాడ అప్పారావు 160వ జయంతికి ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అశోక్ నగర్ కేవీడీటీ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించారు. గురజాడ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో కస్తూరిబాయి, కృష్ణవేణి, ఆదిశేషు, అధ్యాపకులు ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గురజాడ నేటి సమాజానికి ఆదర్శనీయం

**టి.నరసాపురం, న్యూస్‌టుడే:** మహాకవి గురజాడ అప్పారావు నేటి సమాజానికి ఆదర్శ ప్రాయుడని అ.ర.సం. రాష్ట్ర కార్యదర్శి బి.ఎన్. సాగర్ అన్నారు. మద్యాహ్నపువారిగూడెంలో గురజాడ అప్పారావు 160వ జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పురం శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా గురజాడ చిన్న తనం నుంచే ఉద్యమించారన్నారు. ఆయన రాసిన కన్యాశుల్కం నాటకం నేటికి నిత్య నూతనంగా వెలుగొందుతోందన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు సాక గంగరాజు, జాకీర్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



గురజాడ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సాగర్, శ్రీనివాస్

**బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురజాడ వెంకట అప్పారావు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ మణేంద్రరావు, వైస్ ప్రిన్సిపల్ మర్రి వెంకటేశ్వరరావు తదితరులు గురజాడ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువతలో గురజాడ రచనలు దేశభక్తిని పెంపొందించాయన్నారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే:** తెలుగు సాహిత్యానికి గురజాడ అప్పారావు ఒక ధృవతార అని సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. గురజాడ జయంతిని పురస్కరించుకొని కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.

**చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే:** గురజాడ అప్పారావు జయంతిని స్థానిక డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ యువత అప్పారావును స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.


Thank you